# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు వెళుతున్న విద్యార్థులకు సూచన

**(డిసెంబర్ 23, 2015)**

డిసెంబర్ 23, 2015

ఈ మధ్య కాలంలో, యునైటెడ్ స్టేట్స్ లోని రెండు విద్యా సంస్థలలో అనగా సాన్ జోస్ లో వున్న సిలికాన్ వాలీ యునివర్సిటి మరియు ఫ్రెమాంట్ లో వున్న నార్త్ వెస్టర్న్ పాలిటెక్నిక్ యునివర్సిటి లో విద్యనభ్యసించటానికి వెళుతున్న వాలిడ్ స్టూడెంట్ వీసా కలిగి వున్న భారతీయ విద్యార్థులకు US ఇమ్మిగ్రేషన్ అధికారులు US లోకి ప్రవేశాన్ని తిరస్కరించిన సంఘటనలు కొన్ని చోటు చేసుకున్నాయి.

ఈ విషయాన్ని భారత ప్రభుత్వము US ప్రభుత్వము తో సంప్రదించింది. వాలిడ్ వీసాలు వున్న అనేక భారతీయ విద్యార్థులకు ప్రవేశ అనుమతి నిరాకరణకు గల కారణాలను వివరించవలసిందిగా మేము US అధికారులను అడిగాము. US ప్రభుత్వ స్పందన కై మేము ఎదురుచూస్తున్నాము.

ఈ విషయము సంతృప్తికరంగా పరిష్కరించబడనంతకాలం, పై చెప్పిన రెండు విద్యా సంస్థలలో అడ్మిషన్ కోరుతున్న విద్యార్థులకు వారి US ప్రయాణము ఆపుకోవలసిందిగా సూచించడమైనది.

US విద్యా సంస్థలలో అడ్మిషన్ కోరుతున్న అందరూ భారతీయ విద్యార్థులకు వారు అడ్మిషన్ కోరుకుంటున్న విద్యా సంస్థలకు సరైన అనుమతులు మరియు సామర్థ్యము వున్నాయో లేవో పరీక్షించి నిర్ధారించుకోవలసిందిగా సలహా ఇవ్వడమైనది. ప్రయాణ పత్రాలతో పాటు, విద్యార్థులు ఇంకా వారి స్టడీ ప్లాన్లు, వసతి, ఆర్థిక మద్దతు, ఆరోగ్య సంరక్షణ గూర్చిన ఏర్పాట్ల కు సంబంధించిన పత్రాలను వెంట తప్పనిసరిగా తీసుకువెళ్లాలి, ఇంకా (US లో ప్రవేశ సమయములో) US ఇమ్మిగ్రేషన్ అధికారులతో ఇంటర్వ్యూ కై విద్యార్థులు తయారుగా వుండాలి.

న్యూ ఢిల్లీ
23 డిసెంబర్, 2015